TIMES OF VARTHA (20-07-2025)_times of varha main (13-2).qxd 7/20/2025 5:44 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 20 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 357 పేజీలు 08 వెల : 6/-


## భువనగిరిలో సమాధుల నేలమట్టం

### ఘోషిస్తున్న ఆత్మలు

- సమాజంలో మానవత్వం మంట కలిసిపోతుంది
- కోటి 35 లక్షల రియల్ వ్యాపారం కోసం 90 హిందువుల సమాధుల నేలమట్టం
- ఘోషిస్తున్న సమాధులలోని ఆత్మలు.. జీవాత్మలు
- సమాధుల కూల్చివేతలపై టౌన్ పోలీస్ స్టేషన్లో రెండు క్రిమినల్ కేసులు
- ఒక కేసులో ఛార్జిషీట్ దాఖలు మరో కేసులో దాఖలు కావాల్సిన ఛార్జ్ షీట్
- హిందువుల స్వాభిమానం కోసం పోరాడుతున్న వీహెచ్‌పి ఆర్ఎస్ఎస్‌ల మౌనం
- డబ్బు సంపాదన కోసం సమాధులను సైతం వదలనంటున్న నేతలు?
- ఇదే సంస్కృతి కొనసాగితే సమాధుల స్థలాల కరువు?







టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రతినిధి

**"ప్రపంచంలో అన్ని జన్మలలో కెల్లా మానవ జన్మ ఉత్తమమైన జన్మ అని ధర్మ వేదశాస్త్రాలు చెబుతున్నాయి."**

మనిషి మరణంతో జీవాత్మ -వదిలిపెట్టి వెళ్లిన వారి దేహాన్ని వైకుంఠ ధామాలలో పూడ్చిపెట్టి సమాధులను నిర్మిస్తారు. సంవత్సరానికి ఒక రోజు మృతుల సమాధుల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. సకల మానవుల మనోభావాలలో సమాధి ఒక పవిత్ర భావంతో ఆ వ్యక్తి మృతదేహాన్ని కాల్చిన, అట్టి కాల్చిన బూడిదను సముద్ర జలాలలో కలిపిన, శవాన్ని కాల్చినా చోటే సమాధిని నిర్మిస్తారు. శాస్త్రాల ప్రకారం చనిపోయిన మనుషుల సమాధుల నుండి ప్రళయ కాలంలో భగవంతుడు తిరిగి వారి ఆత్మలను మనుషులుగా లేపి వారి జీవన కాలంలో చేసిన పాపాలు పుణ్యాల జాబితా అనంతరం కొందరు నరకమునకు మరికొందరు స్వర్గమునకు వెళ్తారనేది అన్ని మతాల భావన. కానీ నేటి ఆధునిక యుగంలో ధర్మం మనుషుల దురాశల మధ్య ఆధర్మంగా మార్చుతుంది. డబ్బు సంపాదన అనే దురాలోచన ధర్మం.. అధర్మం అనే పదాలకు వ్యత్యాసాన్నీ ఆలోచించకుండా కేవలం ధనార్జనయే ధ్యేయంగా సమాధులను సైతం నేలమట్టం చేస్తూ చట్టాన్ని అపహస్యంపాలు చేస్తున్నారు. హిందువుల స్వాభిమానం కోసం, హిందూ సమాజాన్ని రక్షించేందుకు ఏకైక లక్ష్యంగా పురుడు పోసుకున్న విశ్వహిందూ పరిషత్, హైందవ జాతి సంరక్షణ దేంగా, కంటికి రెప్పలా కాపాడే ఆర్ఎస్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా ఉన్న హిందువుల సమాధులను కొందరు హిందూ సమాధులను పూడ్చివేసి రియల్ వ్యాపారం చేయాల నుకునే వారిని గుర్తించి ఎందుకు వారిపై చర్యలు చేపట్టడం లేదని సమాజం ప్రశ్నిస్తుంది. గత 50 సంవత్సరాల క్రితం నుండి హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి పట్టణం గుండా ఉండేది. ఈ రహదారి కుడివైపున ప్రభుత్వ ఆసుపత్రి, ఎడమవైపున వివిధ వర్గాలకు చెందిన స్మశాన వాటికలు ఉండేవి. ప్రప్రథంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత 40 సంవత్సరాల క్రితం తాత నగర్ లో పేదలకు గృహ నిర్మాణాల కోసం సంజీవయ్య ముఖ్యమంత్రి ఇండ్ల పట్టాలను అందచేశారు. నాటినుండి హైదరాబాద్ జాతీయ రహదారి ఒకవైపు ముదిరాజు ల సమాధులు, మరోవైపు మీద వాళ్ళు నాయిని బ్రాహ్మణుల తో పాటు ఇతరేతర కులాలవారి సమాధులు ఉండేవి. అదేవిధంగా కుడివైపున గంగపుత్రుల సమాధులు ఉండేవి. ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన వారి మృతదేహాలతో పాటు, ప్రమాదాలలో మృతి చెంది, ఎవరూ పట్టించుకోని, క్లెమ్ చేయని మృతదేహాలను

మిగతా 8లో..

## వచ్చే ఏడాది కాజీపేట ఆర్ఎంయూ ప్రారంభం

- కోచ్‌లు, ఇంజిన్‌లు, మెట్రో రైళ్ల తయారీ
- కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్విని వైష్ణవ్
- ఈ ప్రాజెక్టు నిర్మాణంతో కల సాకారం : కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాజీపేటలో నిర్మిస్తున్న నూతన అత్యాధునిక రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ)లో 2026లో ఉత్పత్తి ప్రారంభమవుతుందని కేంద్ర రైల్వేశాఖామంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. మరో మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన శనివారం మధ్యాహ్నం ఆర్ఎంయూ పనులను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ రూ.500 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును ప్రారంభించామనీ, ఈ ఏడాది డిసెంబర్‌లో పు సివిల్ వర్క్స్ పూర్తవుతాయని చెప్పారు. ఇక్కడ రైల్వే కోచ్‌లు, ఇంజిన్‌లు, మెట్రో కోచ్‌లు, వ్యాగన్‌లు తయారవుతాయన్నారు. వందేభారత్ రైల్వే కోచ్‌లకు డిమాండ్ అధికంగా వుందని, ఇప్పటికే 150 వందేభారత్ కోచ్‌ల ఎగుమతులకు సంబంధించిన ఆర్డర్‌లు వచ్చాయని తెలిపారు. మెట్రో కోచ్‌ల ఎగుమతుల కోసం కూడా ఆర్డర్‌లు వచ్చాయన్నారు. కాజీపేట ఆర్ఎంయూలో 4 విశాలమైన బే 1, బే 2, బే 3, బే 4లను నిర్మించారన్నారు. కాజీపేటలో ఆర్ఎంయూ 40 ఏండ్ల కల అని, ప్రాజెక్టు నిర్మాణంతో ఆ కల సాకారమవుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖామంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ అనేక దశాబ్దాల ప్రజల కల అని అన్నారు.

మిగతా 8లో..

## సమగ్ర సర్వే మెగా హెల్త్ చెకప్‌లాంటిది

### సమర్పించిన స్వతంత్ర నిపుణుల కమిటీ

### సీఎం రేవంత్‌తో కమిటీ చైర్మెన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి బృందం భేటీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ తన 300 పేజీల నివేదికను సమర్పించింది. శనివారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎమ్‌సీఆర్ హెచ్‌ఆర్‌డీ)లో కమిటీ చైర్మెన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు పలువురు మంత్రులు, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కుల గణన అనేది శాస్త్రీయంగా, నిర్దిష్టంగా, వాస్తవాల ఆధారంగా జరిగిందని ఈ సందర్భంగా కమిటీ అభిప్రాయపడింది. ఇది చారిత్రాత్మకమని, దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని పేర్కొంది. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ కుల గణన అనేది కేవలం ఒక డేటా కాదనీ, అది తెలంగాణకు మెగా హెల్త్ చెకప్ లాంటిదని వ్యాఖ్యానించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఈ సర్వేను చేపట్టామని తెలిపారు. బలహీనవర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు నివేదిక ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు, అందుకుగల కారణాలపై అధ్యయనం చేయాలంటూ నిపుణుల కమిటీని ఆయన కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి, సరైన సూచనలు, సలహాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వాటి ఆధారంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను మంత్రివర్గంలో చర్చించిన అనంతరం ప్రభుత్వం తన తదుపరి కార్యాచరణను ప్రకటించనుంది.

## పదేళ్లు నేనే సిఎం అని ఎలా చెప్పుకుంటారు?

- పదేళ్లు నేనే సీఎంను అనడం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకం
- నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలు సహించరు
- 'ఎక్స్'లో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్య



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాబోయే పదేళ్లు తెలంగాణకు తానే ముఖ్యమంత్రినంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించుకోవడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తప్పుబట్టారు. రేవంత ప్రకటన కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. "జాతీయ పార్టీ అయిన కాంగ్రెసలో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెసను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరు" అని 'ఎక్స్'లో రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. దీంతోపాటు 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'పదేళ్లు నేనే.!' అనే క్లిప్పింగ్‌ను పోస్ట్ చేశారు. రాజగోపాల్‌రెడ్డి చేసిన ఈ వ్యాఖ్య రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
20-07-2025


# పండగ సందర్భంగా ప్రజావాణి రద్దు

**సోమవారం బోనాల పండుగ సెలవు దినం.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



జూలై 21 సోమవారం బోనాల పండుగ సెలవు దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల పండుగ ప్రభుత్వ సెలవు దినంగా ఉన్నందున ప్రభుత్వ కార్యాలయాలు ఉండవని ,వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు ఈనెల 21 సోమవారం ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ బోనాల పండుగ ప్రభుత్వ సెలవు దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉన్నందున అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని తెలియజేస్తూ, ఈనెల 28వ తేదీ సోమవారం యధావిధిగా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి 21 సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సహకరించాలన్నారు.

# "ఆపరేషన్ కగార్ అపకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదు"

- ఎరుపు అంటే మోడీకి బయం
- కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుంది
- 2026 లోపు మావోయిస్టులను అంత చేస్తామనడం సరి కాదు
- సిపిఐ పార్టీ పోరాటాలతోనే అనేక చట్టాలు

**కమ్యూనిస్ట్ పార్టీ అంటేనే ప్రశ్నించే గొంతుక**

- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలి
- సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ శాసన సభ్యుడు చాడ వెంకట రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఎరుపు అంటే మోడీ కి భయం అని సిపిఐ పార్టీ నల్ల చట్టాలపై చేసిన పోరాటాలతో వెనక్కి తగ్గారని, ఆపరేషన్ కగార్ అపకపోతే బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ శాసన సభ్యుడు చాడ వెంకట రెడ్డి అన్నారు.శనివారం నిజామాబాద్ నగరంలోని మున్నూరు కాపు కళ్యాణం మండపం మిని హాల్ లో సిపిఐ పార్టీ జిల్లా 22వ మహాసభ వై. ఓమయ్య, రాజేశ్వర్, రాజన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జాతీయాార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ పాల్గొన్నారు. అంతకు ముందు పార్టీ జండాను పార్టీ సీనియర్ నాయకులు కంజర భూమయ్య ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ జిల్లా నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ శాసన సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ భవిష్యత్ కు బాటలు వేసేందుకు ఇలాంటి జిల్లా మహా సభలు దోహద పడతాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో 22 మహా సభ విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మార్క్సిజం సిద్ధాంతాల పునాదుల మీద ఏర్పడినదే సిపిఐ పార్టీ అన్నారు. ఆనాడు దేశంలో ఐదు వందల సంస్థానాలు ఏర్పడిన సమయంలో పార్టీ ద్వారా ఎన్నో పోరాటాలు చేసిన త్యాగ ధనుల పార్టీ మనదే అన్నారు. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాడిన ఏకైక పార్టీ అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి వేలాది మందిని కోల్పోవడం జరిగిందని అన్నారు. సిపిఐ నుంచి విడిపోయిన సిపిఐ ఎం, సిపిఐ ఎంఎల్ అయినా అందరి సిద్ధాంతం ఒకటే అన్నారు. యంత్రాలు లేని సమాజం రావాలని, కావాలని, శ్రమకు తగ్గ ఫలితం రావాలని సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. దోపిడి గురయ్యే వర్గానికి వెన్ను దన్నుగా నిలిచే వారం మనమే అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ప్రజలకు అందుతున్నాయా అని ప్రశ్నించారు. ప్రొఫెసర్ సాయి బాబా పై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని, ఆయన నిర్దోషి అని కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. అలాంటి గొప్ప శక్తి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడు తున్నదన్నారు. 2026 లోపు నక్సలిజాన్ని అంతమొంది స్తామని చెప్పడం అంటే ప్రశ్నించే వారిని అంతం చేస్తామని చెప్పడమేనని అన్నారు. బీజేపీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. దొంగలకు, దుర్మార్గులకు కొమ్ముకాసే ప్రభుత్వాన్ని అంత చేయాలంటే మనమంతా ఒకటి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ప్రజల హక్కులను సాధించిన ఘనత సిపిఐ అనుబంధ సంఘాలు ఏఐటీయూసీ, రైతు సంఘాలు, మహిళ, విద్యార్థి సంఘాల వల్లనే అనేక చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన బాగానే ఉన్నట్లు అనిపించినా పేదల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. బనక చర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ కృష్ణ, గోదావరి జలాలు తీసుకెళ్లే ప్రయత్నం మానుకోవాలని అందుకు రాష్ట్ర కృషి చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, అర్ ఎస్ ఎస్ విధానాలు కార్పొరేట్ శక్తులను వ్యతిరేకిస్తూ సిపిఐ పోరాడుతున్న పరిస్థితి ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చుకొని రాజ్యాంగం, ఆర్టికల్స్ ను ఏర్పాటు చేసుకుంటే, బీజేపీ కేంద్రంలో ఎన్నో ఎత్తుగడలు పన్నుతున్నారని అన్నారు. బీజేపీ పాలనను స్తంభింపచేస్తామని హెచ్చరించారు. 2023, 2024 సంవత్సరంలో పేదరికం తగ్గిందని, పోషకాహారాల స్థాయి పెరిగిందని, ప్రచారాలకు పూలుకున్నారని, అబద్ధపు ప్రచారాలు మానుకోవాలన్నారు. ఇతర రంగాలలో ఉపాధి దొరకక, కార్మికులు వ్యవసాయ రంగం వైపు మల్లుతున్నారని, వ్యవసాయ రంగం కూడా సంక్షోభంలో ఉందని అన్నారు. వ్యవసాయ రంగం దేశంలో సంపదను సృష్టించడంలో ఉపయోగపడుతుందని చెబుతున్న ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందన్నారు. రైతులకు రావలసిన ఎలాంటి సబ్సిడీలు ఇవ్వడం లేదన్నారు. కార్మిక కర్షక రంగాలలో రోజుకు 8 గంటల పని గంటలకు బదులుగా 10 గంటల, 12 పని గంటలకు పెంచాలని చూడటం సరికాదన్నారు. వామపక్ష పార్టీలతో కలిసి ఎజెండా రూపొందించుకొని మతతత్వ పార్టీపై పోరాటాలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సిపిఐ పార్టీ అంటేనే ప్రజలకు నమ్మకం ఉందని, 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం కాకుండా, ఎన్నో పోరాటాల ఫలితంగా ఎన్నో చట్టాలు తీసుకురావడం సిపిఐ పార్టీకి దక్కిందన్నారు. ఈ మహా సభలో ఏ. విఠల్ గౌడ్, సాయిలు, స్వరూప రాణి, రఘురాం నాయక్, అంజలి, దేవేందర్, అనిల్, హనుమండ్లు, కవిత, భాగ్యలక్ష్మి, మంద వెంకటేశ్వర్లు, ముత్యాలు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతిచెందిన కుటుంబానికి మున్నూరు కాపు సంఘం సాయం



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలం ముద్దేలి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన హన్మండ్ల కుటుంబాన్ని మున్నూరు కాపు సంఘం సభ్యులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి సంఘం తరపున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల బాలకిషన్ మాట్లాడుతూ, "కుటుంబం గడుపుతున్న తీవ్ర మనోవేదనను గమనించి సంఘం తమవంతుగా సాయం అందించిందన్నారు. భవిష్యత్తులో కూడా సంఘం ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు." కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు పత్తి సాయిలు, సభ్యులు తాడ్వాయి సంతోష్, తాడ్వాయి విఠల్, బిట్ల గంగయ్య, ఉప్పు సాయిలు, తూము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రోమోర్ సెంటర్‌లో ఎరువుల నిల్వల తనిఖీ

**వ్యవసాయాధికారి రాజలింగం**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని గ్రోమోర్ సెంటర్ గోదాంలో ఉన్న ఎరువుల నిల్వలను వ్యవసాయాధికారి రాజలింగం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ఎరువుల వివరాలు, విక్రయించిన ఎరువుల వివరాలు, మిగిలిన స్టాక్ వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో సరిగా నమోదు చేశారా లేదా అని పరిశీలించామ న్నారు. ఎరువుల సంచులను పరిశీలించి వాటిపై ఉన్న బ్రాండ్ పేరు, తయారీ తేదీ, గడువు తేదీ, నికర బరువు వంటి వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూశామని తెలిపారు. ఎరువులను సరిగా నిల్వ చేశారా లేదా అని కూడా తనిఖీ చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఎరువులను విక్రయిస్తున్నారా అని పరిశీలించామని, అధిక ధరలకు ఎవరైనా విక్రయిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# శంకర్‌పల్లిలో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని బీజేపీ నేతల వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ వద్ద ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని, ఎంఎంటీఎస్ రైలు లింగంపల్లి నుండి శంకర్‌పల్లి వరకు పొడిగించాలని కోరుతూ స్థానిక బీజేపీ నాయకులు శనివారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు రైల్ నెంబర్ 17319 (హుబ్లీ-హైదరాబాద్), 18520 (ముంబై ఎల్‌టీటీ-విశాఖపట్నం), 12750 (బీదర్- మచిలీపట్నం), 17320 (హైదరాబాద్-హుబ్లీ), 18519 (విశాఖపట్నం-ముంబై), 12749 (మచిలీపట్నం-బీదర్) రైళ్లను శంకర్‌పల్లి స్టేషన్‌లో ఆపాలన్నారు. అంతేకాదు, ప్రస్తుతం లింగంపల్లి వరకు నడుస్తున్న ఎంఎంటీఎస్ రైలును శంకర్‌పల్లి వరకు విస్తరించాలని సూచించారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి రామచందర్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# చల్మెడ జెడ్పీ హైస్కూల్లో బోనాల పండుగ సంబరాలు..

**స్కూల్ విద్యార్థుల బోనాల పండుగ సంబరాలు**

**పోతరాజు వేషధారణలో విద్యార్థులు.. బోనాలు ఎత్తిన విద్యార్థినిలు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి :





మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలోని జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని బోనాల పండుగను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు పోతరాజు వేషధారణలో, బోనాలు మోస్తూ సంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. మహంకాళి అమ్మవారికి కృతజ్ఞతగా భక్తులు బోనాలు సమర్పిస్తారు. ఇది ప్రజల అంకిత భావాన్ని, భక్తిశ్రద్ధను ప్రతిబింబిస్తుంది," అని వివరించారు. పోతరాజుల ప్రత్యేకతను కూడా ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. వారు పసుపు, కుంకుమలతో అలంకరించి, వేపాకులతో ముస్తాబై డప్పుల దరువులకు అనుగుణంగా ఉగ్రంగా నృత్యం చేస్తారు. కొరడాలతో తాము తామే కొట్టుకుంటూ గ్రామదేవతలకు రక్షకుడిగా సేవ చేస్తారని ఉపాధ్యాయులు వివరించారు. పోతరాజులు లేకుండా బోనాల ఊరేగింపు పూర్తి కాదు అన్న విశ్వాసాన్ని గుర్తు చేశారు. ఈ సాంస్కృతిక కార్యక్రమం విద్యార్థుల్లో తాము ఎదిగిన భూమి సంస్కృతిపై గౌరవాన్ని కలిగించేలా ఉందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో హెచ్ఎం యాదగిరి, వేణుగోపాలరావు, ఉమ్లా నాయక్, రామ్మోహన్, యాదగిరి రెడ్డి, నివేదిత, రజిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక జెడ్పీ హైస్కూల్లో రోబోటిక్స్, ఏఐపై అవగాహన శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై అవగాహన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి కలిగిస్తూ, వారు స్వయంగా రోబోలు తయారు చేయడం, సెన్సర్లు, ముఖం శబ్దాన్ని గుర్తించే విధానాలను అర్థం చేసుకోవడంలో సహాయపడింది. పాఠశాల విద్యార్థులు శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని, వివిధ ప్రశ్నలు అడుగుతూ చర్చల్లో పాల్గొన్నారు. తాము అభివృద్ధి చేయగల రోబో ఆలోచనలను పంచుకున్నారు. తరగతుల్లో కలిగిన చైతన్యం, విద్యార్థుల సృజనాత్మకత ఉపాధ్యాయులను మెప్పించింది. "ఇటువంటి శిబిరాలు విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని కలిగిస్తాయి. రాబోయే రోజుల్లో మరిన్ని పాఠశాలల్లో ఇలాంటివి నిర్వహించాలనే లక్ష్యంతో ఉన్నాం," అని నిర్వాహకులు తెలిపారు. అవసరమున్న పాఠశాలల్లో స్థిరమైన రోబోటిక్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలన్న దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా సమకాలీన సాంకేతికతపై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో సాంకేతిక రంగాల్లో తమకు తామే అవకాశాలను సృష్టించుకునే విధంగా మారుతున్నట్టు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్





సదాశివనగర్ మండలంలోని మర్కల్, ధర్మారావుపేట్ గ్రామాల్లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం వేసి ఉన్న ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న సదాశివనగర్ పోలీసు సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి, కామారెడ్డి క్లూస్ టీం, ఫింగర్‌ప్రింట్ టీంలకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. అదనంగా, సిసిఎస్ కామారెడ్డి వారి సహకారంతో సీసీటీవీ ఫుటేజ్‌లు ఇతర టెక్నికల్ అసిస్టెన్స్ తీసుకున్నారు. ఇతర గ్రామాలలో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా నివారించేందుకు, తాళం వేసి ఇళ్లకు వెళ్లే వారు తమ విలువైన వస్తువులను పొరుగు వారికైనా, లేకపోతే తనతో తీసుకెళ్లాలనే సూచనలు పోలీస్ శాఖ తరచూ గ్రామాల్లో చాటింపు, వాట్సాప్ గ్రూపుల్లో ద్వారా తెలియజేస్తున్నారు. తాళం వేసి ఇంటిని వదిలి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఈ సంఘటనపై సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ పుష్ప రాజ్, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం సహాయంతో దర్యాప్తును వేగవంతం చేశారు. త్వరలోనే నిందితులను గుర్తించి, వారిని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

TIMES OF VARTHA (20-07-2025)_times of varha main (13-2).qxd 7/20/2025 5:44 AM Page 3



# రైస్ మిల్లర్లు సహకరించాలి

## సి ఎమ్ ఆర్.. నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:

రబీ 2023-24 సీఎంర్ డెలివరీ, సంబంధించి నర్సాపూర్ లోని సాయి కృష్ణ రైస్ మిల్లు నందు జిల్లా పౌరసరఫరాల అధికారి . నిత్యానందం , అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ యమ్. డి . అబ్దుల్ నిసార్ తో కలిసి సీఎంఆర్ పెండింగ్ పై పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ (యాసంగి) 2023-24 సీజన్ కు సంబంధించి జిల్లా లోని 67 వరి మిల్లులకు 2,52,013 మెట్రిక్ టన్నుల ధ్యానాన్ని కెటాయించడం జరిగింది. ఇందుకు గాను మిల్లెర్లు 1,70, 791 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 1,64,826 మెట్రిక్ టన్నుల బియ్యం, (96.51%) ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 5,965 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉ ందన్నారు . లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో అనగ 27.07.2025 తేదీ లోపాల డెలివరీ చేయాలన్నారు. లేనిచో సదరు మిల్లులపై చర్యలు తప్పవన్నారు. రైస్ మిల్లర్ యజమానులు.. సివిల్ సప్లై అధికారులు సమన్వయముగా పని చేసి నిర్నిత గడువు లోగ సీఎం ను డెలివరీ చేయలి సిందిగ అధేశించారు.

## గద్దర్ అవార్డు గ్రహీత యాట సత్యనారాయణకు ఆత్మీయ సన్మానం

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి గద్దర్ అవార్డు అందుకున్న ప్రముఖ శని దర్శకుడు యాట సత్యనారాయణకు చౌటుప్పల్‌లో ఘన సన్మానం జరిగింది. రజాకార్ సినిమాతో నాటి నిజాం ప్రభుత్వ దమన విధానాలను ప్రజలకు కళ్లకు కట్టినట్టు చూపించిన యాట సత్యనారాయణని స్ఫూర్తి రిపోర్టర్ దోర్నాల గజేందర్ నేత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్టులు కంభంపాటి శ్రీగిరిరమణా రెడ్డి పాల్గొని, "రజాకార్ సినిమాలో భాగమవడం ఒక సన్మానంగా భావిస్తున్నాం. ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన సత్యనారాయణ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం," అని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో పత్రికా ప్రతినిధులు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రజాకార్ సినిమా తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిన చిత్రమని, దాన్ని రూపొందించిన సత్యనా రాయణ గారికి గద్దర్ అవార్డు లభించడం గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

## మొక్కలు నాటిన తహసిల్దార్ విట్టల్..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి సభ్యుల అద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తహసీల్దార్ విట్టల్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఆచన్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణమోహన్, శ్రీనివాసరాజు సత్యం, హరిబాబు,సభ్యులు రాజశేఖర్,చక్రవర్తి, మున్సిపల్ వార్డు మానిటరింగ్ అధికారి షఫీ పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధిలో.. బ్యాంకింగ్ రంగం ప్రథమ పాత్ర పోషించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర మందట 33 మంది లడమ్ లు మరియు రసెటి (గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ) నుండి 11 మంది డైరెక్టర్లకు ఒక్కరోజు ఓరెంటీషన్ కార్యక్రమం శనివారం హైదరాబాదులో గచ్చిబౌలిలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై అన్ని జిల్లాల ల్ డి ఎం లను ఉద్దేశించి ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని రంగాల అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం చాలా కీలకమైన పాత్ర పోషించాలని తెలిపారు. వ్యవసాయం, స్వయం ఉపాధి, మహిళా సాధికారత, ఇలా ఏ విభాగం తీసుకున్న బ్యాంకింగ్ రంగంతో ముడిపడి ఉంటుందని, అందుకని జిల్లా సమగ్ర అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం తోడ్పాటును ఇవ్వాలని అందుకు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకింగ్ రిలేటెడ్ ప్రభుత్వ పథకాలైన ఇందిర మహిళ శక్తి, రాజీవ్ యువ వికాసం, కార్పొరేషన్ లోన్లు తదితర పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సతీష్ కుమార్ జీఎం స్లాబీసీ ,సబీఐ కన్వీనర్, శ్రీ ఎం జ్ఞాన సుప్రభాత్ జీఎం ఫైడ్ ర్ బి ఐ నుండి శ్రీ ప్రియవ్రత మిశ్రా డీజీమ్ అబూ నుండి సబీఐ, శ్రీ శ్రీనివాస్ డీజీమ్ నాబార్డ్ స్లాబీసీ అధికారులు, లడమ్ లు, డైరెక్టర్లు రసెటి, లీడ్ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## మంగల్ పహాడ్‌లో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం మంగల్ పహాడ్ గ్రామంలో మంగళవారం ఆయిల్‌పామ్ పంట సాగు ప్రాముఖ్యత, పద్ధతులపై మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ రైతులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌పామ్ సాగు ఖర్చులు, దిగుబడి, లాభదాయకత గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మంగళపహాడ్‌కు చెందిన ఆయిల్‌పామ్ రైతు చిట్యాల రాజేందర్ తన తోటలో స్వంత అనుభవాలను పంచుకున్నారు. అనంతరం, ఏవో సిద్ధిరామేశ్వర్ మాట్లాడుతూ... ఆయిల్‌పామ్ సాగుతో పొందే లాభాలు, ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించే విధానాలను వివరించారు.రైతు రాజేందర్ అను భవాలు ఇతర రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై ఉన్న సందేహాలను నివృత్తి చేశాయి. ఆయిల్‌పామ్ సాగుపై మరింత సమాచారం తెలుసుకోవడానికి, తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస గౌడ్, ఏఈఓలు, ఇతర రైతులు పాల్గొన్నారు.

## అటల్ టింకరింగ్ ల్యాబ్ శిక్షణను సందర్శించిన డీఈవో...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జడ్పీహెచ్ఎస్‌లో జరుగుతున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ శిక్షణా కార్యక్రమాన్ని డీఈవో అశోక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణా కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలించి, శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులను పలు అంశాలపై ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓ అశోక్ మాట్లాడుతూ...విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని గుర్తు చేశారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఉపాధ్యాయులు,విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇది విద్యార్థులలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికి ఒక గొప్ప వేదిక అని ఆయన అన్నారు. అనంతరం, డీఈవో తరగతి గదులలో బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధనా పద్ధతుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని నిర్ధారించు కోవడానికి ఆయన పలు సూచనలు చేశారు. అలాగే డీఈవో అశోక్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జోన్స్, ఏఎంఓ బాలకృష్ణ రావు, ఉపాధ్యాయులు, శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రైతుల ఆందోళన..

### కెనాల్ నీటిని వదలిన అధికారులు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ నిజాంసాగర్ డి.46కెనాల్ ఆయకట్టు రైతులు శుక్రవారం నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఎడపల్లి మండలం సాటాపూర్ గేటు వద్ద జరిగిన ఈ ఆందోళనలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొని తమ పంటలను కాపాడుకోవడానికి తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో స్పందించిన అధికారులు తమ హామీ మేరకు డి-46 కెనాల్ ద్వారా సాగు నీటిని వదిలారు. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, ఇరిగేషన్ అధికారులకు దుబ్బాతండా, భూలక్ష్మిక్యాంప్, పెంటాకలాన్, బర్దిపూర్, ఏఆర్పి క్యాంపు, అంబం, పెగడపల్లి, అంబేద్కర్ నగర్, రెంజల్,ఎడపల్లి గ్రామాలకు చెందిన రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక సంఘం చైర్మన్ రాజయ్యకు ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజయ్యకు జిల్లా అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లా సమీక్షకు హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి. వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## తెలంగాణ యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి

### విద్యా కమిషన్ చైర్మన్ మురళికి పిడిఎస్‌యు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్

తెలంగాణ యూనివర్సిటీలో సమస్యల మీద అభిప్రాయ సేకరణకు విచ్చేసిన మాజీ ఐఏఎస్, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ మురళికీ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుత తెలంగాణ యూనివర్సిటీలో బాలికలకు హాస్టల్ భవనాన్ని నిర్మించాలన్నారు. యూనివర్సిటీలో ఉన్న కోర్సులన్నీ సెల్ ఫైనాన్స్ కోర్సులు కాకుండా రెగ్యులర్ కోర్సులుగా చేయాలని కోరారు. ఇంటిగ్రేటెడ్ ఎల్.ఎల్.బి, ఇంజనీరింగ్ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల, హోటల్ మేనేజ్మెంట్ కళాశాల కోర్సులను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. పరిశోధకు సంబంధించిన సెంట్రల్ రీసెర్చ్ లాబరేటరీ, క్రీడా మైదానం, ఆడిటోరియం ఏర్పాటు చేయాలన్నారు. స్పెషలైజేషన్ కోర్సులను, అధునాతన నూతన కోర్సులను ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సౌత్ క్యాంపస్ లో సెంట్రల్ లైబ్రరీ నిర్మించాలని, పీజీ విద్యార్థులను పరిశోధన రంగాలకు ప్రోత్సహించాలన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలన్నారు. అదేవిధంగా గురుకులాలకు ఎస్ఎంఎస్ హాస్టల్లకు సొంత నూతన భవనాలు నిర్మించి విద్యారంగం సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సృజన్, మహేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడ, బీర్కూర్ తాసిల్దార్లు బదిలీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ, బీర్కూర్ తాసిల్దార్లకు స్థాన చలనం కలిగింది. బాన్సువాడ తహసిల్దార్ వరప్రసాద్ బీర్కూర్ కు పోస్టింగ్ ఇచ్చారు. బీర్కూర్ తహసిల్దార్ లతకు బాన్సువాడకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నుంచి శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. తక్షణం వారికి కేటాయించిన మండలాలకు వెళ్లాలని ఉత్తర్వులు పేర్కొన్నారు.

TIMES OF VARTHA (20-07-2025)_times of varha main (13-2).qxd 7/20/2025 5:44 AM Page 4



# కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ఈ - సమన్స్ శిక్షణ



కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లకు " ఈ - సమన్స్ " శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ - సమన్స్ నిర్వహణపై పోలీ స్ సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కేసులో సంబంధిత వ్యక్తులకు సమయాను గుణంగా ఈ-సమన్స్ జారీ చేయాలని, పారదర్శకత, వేగవంతమైన సేవలకై టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సంబంధిత డిజిటల్ ప్లాట్ ఫామ్లను వాడడంలో శిక్షణ తీసుకుని ప్రతి ఆదేశాన్ని రికార్డు చేయాలని సూచించారు. సంబంధిత అన్ని కోర్టుల నుంచి సమన్సు జారీ చేసిన వాటిని అట్టి సమన్స్ లను పోలీస్ స్టేషన్లో వారు డౌన్లోడ్ చేసుకుని ఆ సమన్స్ ను వాటిని త్వరితగతిన సర్వ్ చేయాలని సూచించారు. ఈ శిక్షణను సిబ్బంది సద్వినియోగపరు చుకొని శిక్షణ పూర్తి అయిన అనంతరము సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓలకు ఈ శిక్షణ గురించి క్లుప్తంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్యాం కుమార్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని కోర్ డ్యూటీ ఆఫీసర్లు, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీని దర్శించుకున్న మాజీ డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కుర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం నాడు దర్శించుకున్న మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి . ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు , నర్సరాజు , సాయిబాబా , సత్యనారాయణ , స్థానిక నాయకులు, భక్తులు పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

# నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మండపం ( రెడ్డి సంఘం ) లో శనివారం నాడు ఏర్పాటు చేసిన బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈకార్యక్రమంలో ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్ , బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా లంచ్ బ్యాగులు, పెన్నులు, పర్సు ల పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ రామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండక్టర్ నాగరాజు పుట్టినరోజు సందర్భంగా కోన బాన్స్వాడ లోని ప్రభుత్వ పాఠశాల లో శనివారం నాడు విద్యార్థులకు లంచ్ బ్యాగులు, పెన్నులు, పర్సులు పంచటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు అవంతిక, సమీర్, సోహెల్ ,పాఠశాల ఉపాధ్యాయు లు, తదితరులు, పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ శుక్రవారం అందజేశారు. మంజూరైన మొత్తం రూ.1,09,000 చెక్కులను మూసాపేటలోని హేమదుర్గ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలనగర్‌కు చెందిన రాచూరి సంధ్యారాణికి రూ.59,000 అల్లాపూర్‌కు చెందిన చంద్రమౌళి కే. సంగప్పకు రూ.50,000 మొత్తం రూ.1,09,000/- చెక్కులు అందించారు. లబ్ధిదారుల తరఫున బండి రమేష్ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా ప్రభుత్వం మంజూరు చేసింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, మస్తాన్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్మూర్ నారాయణ స్కూల్‌లో క్యాబినేట్ ప్రమాణ స్వీకార వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఆర్మూర్



ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఘనంగా క్యాబినేట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారీ తెలిపారు. ప్రతీ సంవత్సరం క్యాబినేట్ ఎన్నికలు నిర్వహించడంతో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం తో పాటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలా ఎన్నికలు జరుగుతాయో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డీజీఎమ్ రమణ రెడ్డి, అజీఎమ్ శివాజీ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజీఎం శివాజీ పాటిల్ విద్యార్థులకు ఉత్తమ నాయకత్వ లక్షణాల గురించి వివరించారు. ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులందరికి అభినందనలు తెలపారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులందరికి అభినందించారు. హెడ్ బాయ్ గా 9వ తరగతి విద్యార్థి వై. శివ కుమార్, హెడ్ గర్ల్ గా 9వ తరగతి విద్యార్థిని లక్ష్య, డిప్యూటీ హెడ్ బాయ్ గా మితున్, డిప్యూటీ హెడ్ గర్ల్ గా అధ్య శ్రీ, జూనియర్ హెడ్ బాయ్ గా శ్రీహాన్, జూనియర్ హెడ్ గర్ల్ గా ఎన్నికైన నయనశ్రీ ని అభినందించారు. నారాయణ విద్యా సంస్థల మెరుగైన విద్యతో పాటు, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి కారక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇందులో పాఠశాల జెడ్ సి ఓ రాకెష్ సార్,ఏ ఓ నవీన్, ఎలక్షన్ ఇంచార్జ్ రాజేశ్వర్, డాన్ చిన్నరాజు, పాఠశాల వ్యాయాము ఉపాధ్యాయులు మోహన్, మీనా పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయక ఆలయం ముందు రెండవ రోజూ భక్తుల నిరసన...

## ఆలయ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు..

## బిఆర్ఎస్ నాయకులు పాతూరి గోపి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డక తర్వాత గుడులు, బడులు, 30 గజాల భూములను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి దేవాలయాలను అరిష్టం చేస్తున్నారని హిందూ బంధువులు స్థానికవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కె.పి.హెచ్.బి కాలనీలో 40 సంవత్సరాలుగా ఉంటున్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయానికి సంబంధించిన భూమిని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ఉద్దేశంతో దాని చుట్టూ ప్రహరీ నిర్మించి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారు తప్పితే వినాయక భక్తులకు ఆలయానికి ఉన్న భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కె.పి.హెచ్.బి కాలనీలో కనపడిన భూములన్ని అమ్ముతున్నారని కానీ ప్రతి వినాయక చవితి దేవీ నవరాత్రి ఉత్సవాలలో, అయ్యప్ప మలదరణ సమయాలలో దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసేటువంటి స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి చేపట్టొద్దని, సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పందించి ఆలయానికి సంబంధించిన భూములను చూడాలని కాలనీవాసులు, లక్ష్మీ గణపతి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాన్సువాడ రూరల్ సిఐ తిరుపతయ్య ని సన్మానించిన బిజెపి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలో శనివారం నూతనంగా బదిలీపై విచ్చేసిన రూరల్ సీఐ తిరుపతయ్యను భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు , కార్యకర్తలు అందరూ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నసురుల్లా బాద్ మండల సీనియర్ నాయకులు అనుసూరి శ్రీనివాస్, గౌడిసెల యాదగిరి గౌడ్, పెర్క రాములు, అరిగె నారాయణ , అనిల్ గుప్త, మనూర్ సాయిలు, కంది పెద్ద మల్లేష్, కొప్పుల సాయిలు, ఉల్లెంగ పర్వయ్య, ఉల్లెంగ కిష్టయ్య,కార్యకర్తలు ,తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా వన మహోత్సవం బోనాల పండుగ

## రాంపూర్ ఉన్నత పాఠశాల

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:

మెదక్ జిల్లా నిజాంపేట్ రాంపూర్ ఉన్నత పాఠశాలలో మన మహోత్సవంలో భాగంగా నీడనిచ్చే చెట్ల తో పాటు పూల, పండ్ల మొక్కలు నాటడం జరిగిందని అదేవిధంగా ముందస్తు బోనాల పండుగను తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటే విధంగా నిర్వహించడం జరిగింది అని పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి తెలిపారు. పోతరాజుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బోనాలు తీయడంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ ఇందిర, మండల మాజీ కోఆప్షన్ మెంబర్ గౌస్, పంచాయతీ కార్యదర్శి చంద్రహాస్ ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి మధ్యాహ్న భోజన నిర్వాహకులు చంద్రకళ, శారద పాల్గొన్నారు.



# "23న చలో సెక్రటేరియట్"

## యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఈ నెల 23న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి అన్నారు. ఈ సందర్భంగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నిజాంబాద్ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, తాము అధికారంలోకి చేపట్టిన తర్వాత కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తామని, ఎన్నికలలో హామీలు ఇచ్చి తీరా అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించడం వదిలేసి కనీసం సమస్యలను తెలుసుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో గురుకులాలు ఈరోజు అద్దె భవనాలలో అరకురా సౌకర్యాలతో కొనసాగుతూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి చేకూర్చే పథకాలకే ప్రాముఖ్యతను ఇవ్వడం బాధాకరమని అన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్లో గల పిప్రి శివారులోని గురుకుల విద్యాసంస్థలో విద్యార్థి ఆత్మహత్య పట్ల అక్కడున్న సిబ్బంది తమకేది తెలియదన్నట్టు వ్యవహరించడం, విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు విద్యార్థి కుటుంబీకులు వెళ్లి వివరణ కోరగా బాధ్యతారహితంగా సమాధానాలు చెప్తున్నారని అన్నారు. అలాగే గతం నుంచి కూడా ఈ పిప్రి గురుకుల విద్యాసంస్థలో సరైన పర్యవేక్షణ లేదని అలాగే కాలేజీ ప్రిన్సిపల్ సమయపాలన పాటించడం లేదని అన్నారు. ఈ విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలను విచారణ చేపట్టి తెలుసుకొని ఈ కళాశాల ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఆత్మహత్యలపై ఒక కమిటీ వేసి విచారణ జరిపి సమస్యలు పరిష్కరించే రకంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈనెల 23వ తేదీన చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్, యుఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షుడు మారుతీ, వేణు, శివ, నగర నాయకులు సంతోష్, బాబు, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
20-07-2025


# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

### రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

### ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం. రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి. వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ.., గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ప్రయోగాత్మకం గా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను ఆదర్శంగా నిలపాలని చైర్మన్ సూచించారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, చందర్ రాథోడ్, నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, జెడ్పీ సీఈఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్‌లో సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

### వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన, కార్పొరేటర్ ఆఫీస్ ను సంప్రదించాలి.. వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో కురిసిన భారీ వర్షానికి పలుచోట్ల వరదనీరు రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పలు కాలనీలలో పర్యటించి జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో వరదనీటిని క్లియర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిన్న కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నుండి రోడ్లపై ప్రవహిస్తున్న వరదనీరుని వెంటనే సిబ్బందితో తొలగించడం జరిగిందని అన్నారు. ప్రదానరహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరిగిందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జీహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, జనార్దన్, గోపాల్, కైసర్, సుధాకర, మోజెస్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

# పటిష్ట భద్రత.. నేరాల నియంత్రణకై సీసీ కెమెరాల ఏర్పాటు..




### సీసీ కెమెరాల ఏర్పాటు కు శ్రీ సాయి విద్యానికేతన్ హైస్కూల్ వారికీ అభినందనలు..

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయని, నేరస్తులను గుర్తించటంలో సిసిటీవీలు కీలకమని వాటిని అందరూ తమ సముదాయాలలో ఏర్పాటు చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిరీనగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన 27 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ని స్కూల్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు పాల్పడేవాళ్లు కూడా భయపడుతారన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన శ్రీ సాయి విద్యానికేతన్ హైస్కూల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ శ్రీకాంత్, టీచర్లు, పోలీస్ సిబ్బంది ఇఫ్తాకార్, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు...

# శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లు పంపిణి చేసిన రోజాదేవి రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ వార్డ్ కార్యాలయంలో వర్షాకాలం నేపథ్యంలో శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్టులను స్థానిక నాయకులతో కలిసి సిబ్బందికి అందజేసిన కార్పొరేటర్ మాధవరం రోజదేవి రంగా రావు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలో శానిటేషన్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని వారికి రక్షణ కిట్లను అందజేయడం జరిగిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో కిట్టులలో చాలా మొత్తంలో నాణ్యతతో కూడిన సామగ్రిని అందజేశామని, ఈసారి మాత్రం అకిట్లలో చాలావరకు సామాగ్రి తగ్గించి ఇవ్వడం సరికాదని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా ఇస్తానని అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 420 హామీల్లో ఎలా మోసం చేస్తుందో ఆఖరికి శానిటేషన్ సిబ్బందికి గత ఏడాది ఇవ్వాల్సిన సామాగ్రి ఇవ్వకపోగా ఇప్పుడు ఇస్తున్న కిట్లలో సామాగ్రి తగ్గించడమే కాకుండా నాణ్యతలేని సామాగ్రి ఇవ్వడం చాలా దురదృష్టకరమని , కేసీఆర్ సిబ్బందికి మూడు సారులు వేతనాలు పెంచారని మీరు కూడా పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తీగల కృష్ణారావు, యంజాల యాదగిరి, మురళి, జగదీష్ గౌడ్, రవీందర్ రావు, నరహరి,సతీష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత కోసం కిట్లు పంపిణి

### కార్మికులు ఆయురారోగ్యాలతో ఉంటేనే మనం బాగుంటాము.. కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం జిహెచ్ఎంసి కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణ కిట్లను అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా పారిశుధ్య కార్మికులు ఉంటారు అనడంలో అతి శయోక్తి లేదని వారు కూడా ఆయురారోగ్యాలతో ఉంటేనే మనం బాగుంటామని వారి వ్యక్తిగత పరిశుభ్రత కోసం ఈ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ , ఎస్ ఎస్ మానో రెడ్డి, ఎస్ ఆర్ పి వినయకాంత్ , ఎస్ ఎఫ్ వికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్సతో క్షయ వ్యాధి నియంత్రణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



క్షయవ్యాధి అనేది ఒక తీవ్రమైన వ్యాధి అని చికిత్సతో దానిని నయం చేయవచ్చునని, ముందుగా గుర్తించి చికిత్స చేయించుకోవడంతో వ్యాధిని నియంత్రించవచ్చునని వైద్య అధికారి డాక్టర్ రాపాక రమేష్, తెలిపారు. శనివారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పూర్ రామకృష్ణాపూర్ సబ్ కేంద్రం పరిధిలో రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో డాక్టర్ రాపాక రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈసందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి నివారణకై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణకై తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల వెయ్యి రూపాయల చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గమని తెలిపారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి, చికిత్స ప్రారంభించి, వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. తుంపర్లతో ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి, పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అదేవిధంగా ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనంలో తీసుకెళ్లి, పరీక్షల అనంతరం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి లు డాక్టర్ విష్ణుతేజ, డాక్టర్ స్పందన, స్వర్ణలత, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ కళావతి, టీబీ సూపర్వైజర్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్, ఏఎన్ఎం లు మంగ, పద్మ, సుజాత, శంకరమ్మ, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, అలేఖ్య, రేష్మ, ఎన్జీవో జీఎన్ఎమ్ కీరవాణి, ఆర్బిఎస్కె సిబ్బంది డాక్టర్ పద్మశ్రీ, అజయ్, ఏఎన్ఎం శ్రీలత, ఆశా లు అన్నపూర్ణ, సరస్వతి, కే జ్యోతి, బి జ్యోతి, పద్మ, సుజాత, శ్రీలత, సుశీల లు పాల్గొన్నారు.

# "నారాయణ స్కూల్ లో ఘనంగా బోనాలు"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు నగరం లోని సుభాష్ నగర్ నారాయణ పాఠశాలలో బోనాలు పండుగ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు బాల బాలికలందరు సంప్రదాయబద్ధంగా దుస్తులను అలంకరించుకొని వచ్చారు. అందరూ కలసి అమావారికి పూజ చేసి అలంకరించిన బోనాలను ఎత్తుకొని దేవాలయంలో సమర్పించారు. ఈ కారిక్రమంలో ఏ జీ ఎమ్ శివాజీ పాటిల్ మాట్లాడుతూ సంప్రదాయాల గురించి తెలియచేసి ప్రతి ఒకరు దేవుడిని ఆరాధించాలని, మన సంప్రదాయాలను మనమే కాకుండా మన ముందు తరాలవారికి అందించాలని తెలిపారు. ఈ కారిక్రమంలో ఏజీఎమ్ శివాజీ, ప్రిన్సిపాల్ చందన, జోనల్ కోఆర్డినేటర్ రాకేష్, అజీమా, కల్పనా, వైస్ ప్రిన్సిపాల్ అక్షిత, తిరుమల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
20-07-2025


# “విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు”

### ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### వామపక్ష విద్యార్థి సంఘాల ర్యాలీలో ప్రభుత్వానికి హెచ్చరిక

### ఏఐపిఎస్యు రాష్ట్ర అద్యక్షుడు బోడ అనిల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని ఏఐపిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిజామాబాద్లో పెద్ద ఎత్తున విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా బోడ అనిల్ మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థుల సర్టిఫికెట్లు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల మేమూలు రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజు చెల్లిస్తేనే గాని సర్టిఫికెట్లు ఇవ్వమంటున్నారని, దీంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. ఇది చాలా విషాదకరం అని వ్యాఖ్యానించారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోందన్నారు. అసెంబ్లీలో విద్యారంగంపై చర్చ లేకుండా కాలయాపన చేయడం, ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ను మర్చిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బడ్జెట్ లేదంటూ ప్రభుత్వ నేతలు చెప్పడం సరికాదని, మీ ఎమ్మెల్యేలు, మంత్రుల కాన్వాయ్లకు, జీతాలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇతర సంక్షేమ పథకాల బడ్జెట్లోంచి కొంత భాగాన్ని విద్యార్థుల కోసం కేటాయిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్కు రూ.150 కోట్లు బకాయిలు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కీం ద్వారా చేరిన విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు





చేయకుండా అసెంబ్లీలో చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇంటర్మీడియట్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలి, సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన మెనూ అమలుకు చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే జూలై 23న జరగనున్న విద్యాసంస్థల బంద్ ద్వారా విద్యార్థుల శక్తిని చూపించడమే మాకున్న మార్గమవుతుందని బోడ అనిల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాలు, జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, జిల్లా కార్యదర్శి కర్క గణేష్, జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జాతీయ కన్వీనర్ బేకరీ రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ సింగ్ ఠాగూర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా సహాయ కార్యదర్శి దినేష్, ఇతర నాయకులు సాయి కృష్ణ, సృజన్, శివ, గణేష్, యశ్వంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన

### ట్రాన్స్కో జర దేకో

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్


టైమ్స్ ఆఫ్ వార్త
ట్రాన్స్కో జరా దేకో
SATURDAY Page 10 19 Jul 2025
https://epaper.timesofvartha.com/clip/42156



బిక్కనూరు మండలం లోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో అర్జునవాడ వాటర్ ట్యాంక్ దగ్గర చెట్లు విద్యుత్ స్తంభంపైన అల్లుకున్నాయి. చెట్టు కొమ్మలను తొలగించారు ,టైమ్స్ ఆఫ్ వార్త లో వచ్చిన కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ ఆనందం స్పందించారు. కరెంటుకు అంతారాయం కలగకుండా చేసినందుకు గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా సిర్పూర్ జెడ్పిహెచ్ఎస్ లో బోనాల పండుగ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మోపాల్ మండలంలోని సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల పండుగ వైభవంగా జరిగింది. తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా పిల్లలందరూ వస్త్రధారణతో చేతిలో బోనాలు ధరించి మంగళ హారతులతో మునుముందుకు సాగి అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య నారాయణ, ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, అక్బర్ బాషా, వందన, హజారే శ్రీనివాస్, లలిత, కాసర్ల నరేష్,టిటియు అధ్యక్షుడు రాము, అనురాధ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

డిచ్పల్లి మండలం ధర్మారం (బీ ) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల /కళాశాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ



మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా అంకిత భావంతో కృషి చేయాలని పాఠశాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఆఫీస్ రూంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్లతో సమావేశమై, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా, టెండర్ ప్రక్రియ పూర్తయిందా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. సిబ్బంది అటెండెన్స్, ఇతర రికార్డులను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల రోజువారీ దినచర్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, డిచ్పల్లి తహసీల్దార్ సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రఘునందన్ రావు గెలిచిన ఏడాది కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులు

### బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:




ఎన్ హెచ్ 765 డి, హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి మెదక్ సెక్షన్ వరకు 63 కి,మీ ఎన్హెచ్ -765 డి, మెదక్ బైపాస్ నిర్మాణం ఇది 7 కిలోమీటర్లు ఉండనుందిఎం,పి.గా గెలిచిన ఏడాది కాలంలోనే పై రోడ్లు విస్తరణలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి మంజూరు చేయించిన మెదక్ పార్లమెంట్ పరిధిలో అనేక సోలార్ లైట్లుమెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి అంబులెన్సులుచేగుంట అక్కన్నపేట్ రైల్వే బ్రిడ్జిలు నిర్మించడం జరిగింది. మెదక్ జిల్లా లో రైల్వే స్టేషన్ సాధించడం జరిగింది.తూప్రాన్ మండలలో పోస్ట్ ఆఫీస్ ప్రారంభం.ఇలా రఘునందన్ రావు గెలిచిన ఏడాది కాలంలోని ఎన్నో అభివృద్ధి పనులు కార్యక్రమాలు మెదక్ పార్లమెంట్ పరిధిలో చేయించినందుకుమెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మరియు దేశ ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మ్మెలన్ రెడ్డి గ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ కిసాన్ మోర్చా ఏసి రెడ్డి, ఓబీసీ మోర్చా శివ , జిల్లా నాయకులు రంజిత్, లోకేష్, రమేష్, కల్కి నాగరాజు, మెదక్ పట్టణ అధ్యక్షులు ప్రసాద్ మండల అధ్యక్షులు వీణ , శ్రీనివాస్ , మండల నాయకులు రాము, విటలేష్, మధు, శ్రీనివాస్, భాను, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కపై వ్యాఖ్యలు తగవు

### కేటీఆర్ను ఉద్దేశించి మండిపడ్డ మధిర ఆత్మ కమిటీ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. “భట్టి విక్రమార్క కష్టపడుతూ కింది స్థాయి నుంచి పైకి వచ్చారు. విదేశాల్లోంచి డబ్బులు తెచ్చుకుని రాజకీయాల్లోకి రాలేదు. ఆయన దళితుల, పేద ప్రజల పక్షంలో నిలబడి నడిచిన నేత. నువ్వు (కేటీఆర్) చేసిన హామీలు ఒక్కటి అయినా నెరవేరాయా?” అంటూ ప్రశ్నించారు. “దళిత బంధు ఎక్కడ? బీసీ బంధు ఎక్కడ? ఇంటికొక ఉద్యోగం ఎక్కడ? మూడు ఎకరాల భూమి ఎక్కడ? రుణమాఫీ ఎక్కడ? ఇలా చూస్తే మీ హామీలతో పుస్తకం రాయొచ్చు. అందుకే రాష్ట్ర ప్రజలు ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారు” అన్నారు. “భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో రాష్ట్రంలో పాదయాత్ర చేసి ప్రజల మనస్సుల్లోకి వెళ్లారు. అలాంటి నాయకుడిపై అపహాస్యంగా మాట్లాడటం తగదు. కేటీఆర్ నీవు చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి, లేకపోతే మధిర ప్రజలు కన్నెర్ర చేస్తారు. ఇకపై బీఆర్ఎస్కు రాష్ట్రంలో దిక్కు ఉండదు,” అని హెచ్చరించారు.

## బాన్సువాడలో ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్, బిల్లు అప్రూవల్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మునిసిపల్ 14వ వార్డులో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధిత అధికారులు స్థలమార్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే 17వ వార్డులో బేస్మెంట్ బిల్లు కు ఏఈ అప్రూవల్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు అలీముద్దీన్ బాబా, మోహిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పరి లింగం, ఇతర స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### లింగంపేట్ వద్ద లారీ-ఆర్టీసీ బస్సు ఢీ, పలువురికి తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి /లింగంపేట్

లింగంపేట్ మండలం ఎల్లమ్మ తండా సమీపంలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ లారీ, ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొనడంతో పలువురు ప్రయాణికులు, లారీ డ్రైవర్కు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల కథనం ప్రకారం, లింగంపేట నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, లింగంపేట వైపు వస్తున్న లారీ ఎల్లమ్మ తండా వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 100 మందికి పైగా ప్రయాణికులకు గాయాలైనట్లు సమాచారం. లారీ డ్రైవర్కు కూడా తీవ్ర గాయాలయ్యాయి అని స్థానికులు తెలిపారు.





## బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో శ్రమదానం

### మొక్కలు నాటిన పోలీస్ సిబ్బంది





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు పోలీస్ స్టేషన్ లో శనివారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఈరోజు శనివారం పోలీస్ స్టేషన్ నందు శ్రమదానం నిర్వహించారు. సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మొక్కలు నాటారు

## ప్రతి విద్యార్థి సభ్యత్వం నమోదు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



తెలంగాణ విద్యార్థి పరిషత్ లో ప్రతి విద్యార్థి సభ్యత్వం నమోదు చేసుకోవాలని బిక్కనూర్ మండల అధ్యక్షుడు భరత్ కుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో గల బాలుర ఉన్నత పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై తెలంగాణ విద్యార్థి పరిషత్ నిరంతరపోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
20-07-2025


# పుట్టపాకలో అక్రమ ఇసుక డంపింగ్ యార్డు సీజ్






**టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం**

పుట్టపాక గ్రామంలో అక్రమంగా నడుస్తున్న ఇసుక డంపింగ్ యార్డుపై స్థానిక పోలీసులు శనివారం దాడి చేశారు. ఎస్సై జగన్ నేతృత్వంలో నిర్వహించిన తనిఖీల్లో ఈదుల రాకేష్ అనే వ్యక్తి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇసుకను నిల్వ చేసి ఇతర గ్రామాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. డంపింగ్ యార్డును సీజ్ చేసి, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### అధికారుల కళ్లముందే దందా

నారాయణపురం మండలంలోని వెంకంభావితండా, ఏనాగం డి తండా, తూంబావి, జనగాం, వావిళ్ళపల్లి తదితర ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. చెరువులు, వాగుల్లో తవ్వకాలు చేసి ఇసుకను తరలిస్తున్నప్పటికీ ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికుల ఆగ్రహానికి గురవుతున్నారు.

### ఇల్లుకు ఇసుక లేదు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వేళ, పేదలకు సరైన ధరకు ఇసుక లభించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో రూ.3,500 చొప్పున ఇసుక అందుబాటులో ఉండగా, ఇప్పుడు డంపింగ్ యార్డుల ద్వారా భారీ ధరలకు అమ్మకాలు జరుగుతున్నాయి. దీంతో సామాన్యులకు ఇల్లు నిర్మించడం సవాలుగా మారిందని స్థానికులు వాపోతున్నారు.

### కఠిన చర్యలు కోరుకుంటున్న ప్రజలు

అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇలాంటి దందాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ డంపింగ్‌లను నిరోధించేందుకు అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాలన్నారు.

# జూలై 23న మినీ జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు జూలై 23న జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. టాటా స్ట్రైవ్ (25 పోస్టులు–హైదరాబాద్), ఎల్టి ఫైనాన్స్ (20 పోస్టులు–మంచిర్యాల), ఆర్బిఎల్ బ్యాంక్ (50 పోస్టులు–హైదరాబాద్), హెచ్డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ (50 పోస్టులు – హైదరాబాద్), పాక్స్ (15 పోస్టులు–హైదరాబాద్), హాప్పీ మొబైల్స్ (20 పోస్టులు–మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో), సీతారాం స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (100 పోస్టులు–మేడ్చల్), బిగ్–సి మొబైల్స్ (10 పోస్టులు–మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో) సంస్థలలో అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా వివిధ విభాగాలలో పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 95027864 38,770 2284 181,9963452486,9110368501 నెంబర్లలో సంప్రదించవచ్చునని సూచిం చారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# విద్య ఆవశ్యకతను తెలుసుకోవాలి

### జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రతి ఒక్కరు విద్య ఆవశ్యకతను తెలుసుకోవాలని, దైనందిన జీవితంలో చదువు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్ ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ అవకాశాన్ని ప్రజలకు తెలియజేసి, అడ్మిషన్లు చేయడంపై జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, టాస్ పరిశీలకులు విజయకృష్ణ, భగీరథ, ఏసిజిఈ దామోదర్, సెక్టోరియల్ అధికారి చౌదరి లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం మాట్లాడుతూ, టాస్ ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ అడ్మిషన్ చివరి తేదీని జూలై 31 వరకు పొడిగించడం జరిగిందని, జిల్లా నుండి 2500 మంది అడ్మిషన్ పొందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. బడి మధ్యలో మానివేసిన పిల్లలు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ పనులు చేసుకునే వయోజనులకు చదువు ప్రాముఖ్యతను తెలిపి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి పండు జనార్ధన్, బండ శాంకరి, సుమన్, మెప్మా టిపిఎం లు, ఓపెన్ స్కూల్ సెంటర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు

### టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్

### కాసీపేట 2 గని పై టీబీజీకేఎస్ బాయిబాట

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) తన కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళుతుందని, సింగరేణి సమస్యలపై మరింత పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తెలిపారు. ఏరియాలోని కాసీపేట 2 గని పై శనివారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో బాయి బాట కార్యక్రమం నిర్వహించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా, ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు ఇతర రూపాల్లో ఒత్తిడి చేస్తామని తెలిపారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. 10 సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కేసీఆర్ పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా నాయకులు రమణ, శివ, కారుకూరి తిరుపతి, సారంగపాణి, ప్రతాప్, మస్కా రమేష్, రాజన్న, యాదగిరి, తిరుపతి, రాజ్ కుమార్, ఇందుర్ శ్రీనివాస్, ప్రభాకర్, రాజేష్, మహణమ, లింగాల వెంకన్న, మసూద్, అర్జున్, శ్రీకాంత్, విశాల్, శ్రీనివాస్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# ప్రజాహితం కోసం జర్నలిస్టుల విశేష కృషి

### నిజాయితీ, నిబద్ధతతో పనిచేసే వారికి గుర్తింపు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### డిజిఎఫ్ రాష్ట్ర నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**




ప్రజాహితం కోసం జర్నలిస్టులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అలాంటి వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మండలంలోని అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో డీజిఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా డిజిఎఫ్ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పార్వతి రాజిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సోరుపాక రాజు, రమేష్ గౌడ్, మహంకాళి స్వామి ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి డీజేఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకత్వంతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి డీజేఎఫ్ సభ్యులు, జర్నలిస్టులు హాజరు కాగా, ప్రమాణ స్వీకార అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో పనిచేస్తున్న విలేకరులు నిజాయితీతో, నిబద్ధతతో నిజాన్ని రాయాలని సూచించారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా నిజాన్ని బయటకి తీసే వారంటే ఏ ప్రభుత్వ అధికారైన గౌరవిస్తారని తెలిపారు. డిజిఎఫ్ జాతీయ అధ్యక్షుడు మాసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై డిజిఎఫ్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. నూతన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిజిఎఫ్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపించిందని ఆరోపించారు. సమాజంలో ఉన్న రుగ్మతలను ప్రజల, ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి జర్నలిస్టుకు డిజిఎఫ్ అండగా ఉండి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి డిజిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మోకనపల్లి బద్రి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డిజిఎఫ్ జాతీయ కార్యదర్శి కోలా శ్రీనివాస్, జాతీయ సంయుక్త కార్యదర్శులు మారేపల్లి వేణుగోపాల్ రెడ్డి, పిల్లి రాజమౌళి, డిజిఎఫ్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.




# అక్రమ బదిలీలను వెంటనే నిలిపి వేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి యాజమాన్యం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) నాయకులను అక్రమంగా బదిలీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు జె రవీందర్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్ లు శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణి గోదావరిఖనిలో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాష, ఎర్ర కొమురయ్య లను సింగరేణి యాజమాన్యం అక్రమంగా మణుగూరుకు బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ప్రతి ఆర్థిక సంవత్సరం వార్షిక లక్ష్యాలను అధిగమిస్తూ, వేల కోట్ల రూపాయల లాభాలు రావడానికి ఎంతగానో శ్రమస్తున్న కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను విజిలెన్స్ దాడుల పేరు తో అక్రమ బదిలీలు చేస్తున్న విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ అక్రమ బదిలీలు రాజకీయ ఒత్తిళ్ళు మేరకే జరిగినట్లు తాము భావిస్తున్నామని, సింగరేణి యాజమాన్యం ఇలాంటి రాజకీయ ఒత్తిళ్ళుతో కార్మికులను, కార్మిక సంఘాల నాయలకుపై కక్ష్య సాధింపు చర్యలు చేస్తే సంస్థలో పారిశ్రామిక అశాంతికి దారి తీస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులు వస్తుంటారు, పోతుంటారు, ఎల్లప్పుడు ఉండేది కార్మికులు, కార్మిక నాయకులు, అధికారులు, సింగరేణి సంస్థ మాత్రమేననే యధార్థ్యాన్ని గ్రహించాలని కోరారు. అలాంటప్పుడు కార్మిక వర్గంపై, యాజమాన్యంపై రాజకీయ నాయకుల జులుం ఏమిటని, ఇది సహించరానిదన్నారు. ఏ సందర్భం లోనైనా సింగరేణిని కాపాడుకునేది కార్మికులు, కార్మిక నాయకులు, అధికారులు మాత్రమే కానీ రాజకీయ నాయకులు కాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇటీవల ఆకాశరామన్న ఉత్తరాల పేరుతో కార్మిక వర్గంపై విజిలెన్స్ దాడులు పెరిగాయని, ఎలాంటి ఆధారాలు లేకున్నా విచారణ పేరుతో కార్మికులను మనో వేధనకు గురిచేస్తూ, ఇంక్రిమెంట్లు కట్ చేస్తూ, ఇతర ఏరియాలకు బదిలీలు చేసి, కార్మికులను, కార్మిక కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా సింగరేణికి నష్టం కలిగించిన వారిపై ఎలాంటి విచారణలు, చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశ చరిత్రలోనే బొగ్గు పరిశ్రమలో ఎంతో మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ స్పందించి, ముగ్గురు కార్మికులు అక్రమ బదిలీలను వెంటనే ఆపి, వారిని విధులకు తీసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

### ఆదరించు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాంపాటి మురళి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని బెల్లంపల్లి మండలం బుచ్చయ్య పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో పాఠశాలలోని 1 వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన పెన్నులు, నోట్ బుక్స్ తదితర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాంపాటి మురళి మాట్లాడుతూ, విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందుంచుటకు తమ సంస్థ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వరద రాబర్ట్, జాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకర్ రమేష్, ఉపాధ్యాయురాలు స్నేహలత పాల్గొన్నారు.



# క్రీడలను జీవితంలో భాగంగా ఎంచుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**




విద్యార్థులు తమ జీవితంలో భాగంగా క్రీడలను ఎంచుకోవాలని మాజీ ఎంపీపీ ఎండి వజీర్ సుల్తాన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు డి కృష్ణ చైతన్య ఆచార్య, బిఆర్ఎస్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి లు తెలిపారు. ప్రపంచ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని బురదగూడెం లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలబాలికలకు నిర్వహించిన చెస్ టోర్నమెంట్ కు వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించి, పోటీల అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్ లో అన్ని విభాగాల నుండి సుమారు 100 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, చదరంగం ఆట మెదడు కు పదును పెట్టే ఆట అని, పిల్లలకు చాలా ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఆటలు వైపు మలుచుకునేలా చూడాలన్నారు. టోర్నమెంట్లో ఓపెన్ విభాగంలో మారం ప్రవర్ష వర్ధన్, మనీ రీశ్వీత్, ఆర్ సాయి మణిశ్వర్, అర్జున్ వేముల, అండర్ – 9 బాలబాలికల విభాగంలో అకిరా నందన్, ఆరిఫ్, హేమంత్, రిషి వరుణ్, అండర్ – 11 బాలుర విభాగంలో ఎం రిషికేష్, జి తాన్షి, అక్షయ్, ఎం మాన్వి, అండర్ – 13 బాలబాలికల విభాగంలో పి అఖిలేష్, రిషి వరుణ్, శాశ్రీత, నవ్య, అండర్ – 15 బాలుర విభాగంలో విశ్వ సృజన్, జి కార్తీక్, బాలికల విభాగంలో మహిత, హార్దిక్ లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ చైర్మన్ ఈగ కనకయ్య, లక్షట్టిపేట్ మధు, పిఈటి పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జనగాం సతీష్, కార్యదర్శి, లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల పిఈటి కే కుమార్, రేణుక లు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
20-07-2025


## తెలంగాణ సంస్కృతిని చాటిన శ్రీహర్ష డిగ్రీ కళాశాల

### కళాశాలలో వైభవంగా బోనాల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరానికి చాటి చెప్పేలా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థినులు, మహిళ అధ్యాపకులు శనివారం కళాశాల ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళా అధ్యాపకులు బోనమెత్తి, సాంప్రదాయ పద్ధతిలో కళాశాల ఆవరణలో అమ్మవారికి బోనం సమర్పించారు. ఈసందర్భంగా కళాశాలల చైర్మెన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ, బోనాల పండుగ విశిష్టతను స్పష్టంగా వివరించారు. ఆషాఢం మాసంలో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని, వివిధ రూపాలలో మహిమ గల అమ్మవార్లను కొలవడం తెలంగాణ ప్రజల సంస్కృతిని అని తెలిపారు. బోనాల జాతర సందర్భంగా గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, బాలమ్మ, ముత్యాలమ్మ, మహంకాళమ్మ, పెద్దలమ్మ తదితర దేవతామూర్తులకు కుంకుమ, చీర సారే, బోనాలతో నైవేద్యం పెట్టి, మొక్కలు చెల్లించడం ఇక్కడి ప్రజల అనవాయితీ అని వివరించారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బోనాల జాతర వేడుకలు తమ కళాశాలలో మహిళ ఆధ్యాపకులు, విద్యార్థినిలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆషాఢ మాసంలో మహిళలకు ప్రత్యేక విశిష్టత అయిన గోరింటాకు వేడుకలు కళాశాలలో ప్రిన్సిపాల్ అరెల్లి అనిత అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోరింటాకును బాలికలు, మహిళలు ఎంతో ప్రాధాన్యతగా భావించి, చేతిన పెట్టుకొని ఆనందోత్సవం లో తేలుతారని అధ్యాపకురాలు సరళ తెలిపారు. గోరింటాకు పెట్టుకోవడం భారతీయ మహిళలకు మన సంస్కృతిలో ఒక భాగమని, సాంప్రదాయం, ఆరోగ్యంతో పాటు శరీరానికి చల్లదనాన్ని అందించి, రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. ఈ బోనాల వేడుకల్లో డైరెక్టర్ మనోహర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నామనుకొని అహంకారపు పనులు

### ప్రభుత్వానికి సలహాలు ఇస్తే తీసుకుంటాం

### అబద్ధాలు మాట్లాడితే నిలదీస్తాం

### మాజీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ విచ్చలవిడిగా అవినీతి చేస్తే దానిని గమనించిన ప్రజలు టిఆర్ ఎస్కు చెంప దెబ్బ కొట్టినట్టు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి గురిచేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇవ్వడం జరిగిందని, అయినా కూడా టిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉ న్నామనుకొని అహంకారపు పనులు చేస్తున్నారని మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, రాష్ట్ర ఎన్ఎస్యుఈ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్మర్తి గోపి మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ఎన్నో హామీలను ఇచ్చి పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లబుచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తూ ముందుకు వెళుతున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ ఓర్వలేక రాష్ట్రంలో హరీష్ రావు, కేటీఆర్ జిల్లాలో ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని, అందులో భాగంగానే ఇటీవల వేల్పూర్ గ్రామంలో గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులను ఆదుకోవడం లేదు అని మాట్లాడడం జరిగిందని, కానీ వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాలలో ఇబ్బందులు పడుతున్న గల్ఫ్ కార్మికుల కోసం ఎన్ఆర్ఐ సెల్ ను ఏర్పాటు చేసి గల్ఫ్ బాధితులకు సహాయం అందిస్తుందని కానీ ఎలాగైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరచాలనే ఆలోచనతో ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు సహాయం అందించడం లేదని మాట్లాడడం జరిగిందన్నారు. ఆ విషయం అవాస్తవమని సాక్షాలతో మీకు నిరూపిస్తామని రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు ఇచ్చిన సహాయ వివరాలు నీకు తెలిసేలా కనువిప్పు చేస్తామని మా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి రెండు రోజుల ముందే పత్రిక ప్రకటన చేసి ఈ నెల 17వ తేదీన వేల్పూర్ గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద సాక్షాలతో వచ్చి ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు దాడి చేసే ఆలోచన లేదని, కేవలం ప్రశాంత్ రెడ్డి చెప్పిన మాటలు అవాస్తవమని అది సాక్షాలతో నిరూపించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ తీసుకుందని, కానీ ఆ సంఘటనను ఘర్షణ వాతావరణం లోకి తీసుకు వెళ్ళింది కేవలం ప్రశాంత్ రెడ్డి అని, సాక్షాలతో వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకుంటే ఎక్కడికక్కడ వారు ఆగిపోవడం జరిగిందని, ఎలాగైనా ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాలని దురాచారాలతో ప్రశాంత్ రెడ్డి తమ్ముడు అజయ్ రెడ్డి ఒకరోజు ముందుగానే 40 మంది టిఆర్ఎస్ గుండాలను వారి ఇంట్లో ఉంచుకోవడం జరిగిందని, ప్రశాంత్ రెడ్డికి గల్ఫ్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సహాయ వివరాలు ఇవ్వడానికి వెళ్లిన నంగి దేవేందర్ రెడ్డి పైన టిఆర్ఎస్ గుండాలు దారుణంగా దాడి చేశారని ఆయన ఆరోపించారు. నిజానికి నంగి దేవేందర్ రెడ్డి వాస్తవాలను చెప్పడానికే వెళ్లాడని, ఎందుకంటే అధికారం పోగానే ప్రశాంత్ రెడ్డి ఇంట్లో నిద్రపోతూ సమాజంలో తిరగటం లేదు, వాస్తవాలు ఆయనకి తెలుసో లేదో అని వెళ్ళాడన్నారు. ఒకవేళ దాడి చేయడానికి వెళ్లుంటే ఒక్కడు వెళ్లేవాడు కాదు అని, ఒంటరిగా వచ్చిన నంగి దేవేందర్ రెడ్డి పైన టిఆర్ఎస్ గుండాలు తీవ్రంగా దాడి చేయడం ఖండిస్తున్నామని రామ్మర్తి గోపి అన్నారు. ప్రశాంత్ రెడ్డికి ఆయన మాట్లాడిన మాటలపైన చిత్తశుద్ధి ఉంటే ఆయన మాట్లాడింది నిజమని ఆయన భావిస్తే ఎందుకు గాంధీ విగ్రహం దగ్గరికి రాలేదో చెప్పాలని సవాల్ చేశారు. కేవలం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సానుభూతి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తుందని, అవాస్తవాలు ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే గాంధీ విగ్రహం దగ్గరికి రమ్మని చెప్పిందని రామ్మర్తి గోపి వివరించారు. గతంలో తెరాస నాయకులు చేసినట్టు అక్రమ కేసులు పెట్టించడం, ప్రతిపక్ష నాయకులకు వేధించడం చేస్తే ఒక్క తెరాస నాయకుడు కూడా రోడ్డుపై తిరగడానికి ధైర్యం చెయ్యదని, మేము ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగిస్తున్నాం కాబట్టే తెరాస నాయకులు ధైర్యాంగ తిరుగుతున్నారని అన్నారు. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తే తీసుకుంటాము కానీ ప్రభుత్వం పై తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా బాజీరెడ్డి గోవర్ధన్ ఏదో మాట్లాడాలని మాత్రమే మాట్లాడారని, ఆయనకు పూర్తిగా విషయాలపైన అవగాహన లేదని, ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అవాస్తవమని ఆయన కూడా తెలుసు కానీ ఏదో మాట్లాడాలని మాట్లాడడం జరిగిందన్నారు. ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులుగా మీరు ప్రభుత్వానికి సూచనలు చేయాలి తప్ప తప్పుడు మాటలు మాట్లాడి అవాస్తవాలను బయటకు తీసుకు రావద్దని హితవు పలికారు. మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు మాట్లాడు మాట్లాడితే గ్రామ గ్రామాన తరిమి కొడతామని రామార్తి గోపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, నగర మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, డీసీసీ డెలిగేట్ ప్రమోద్, శోభన్, జిల్లెల రమేష్, అవిన్, బోటి వినోద్ కుమార్, నరేంద్ర సింగ్, సుంకేట విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తున్న పంచాయితీ కార్యదర్శి

### జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

### కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

### ఏ పని చేయాలన్న డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ డిమాండ్ చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదు ?

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రాంపల్లి గ్రామనికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరు బాగాలేదని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలతకు గ్రామస్తులు శనివారం ఫిర్యాదు చేశారు,ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో భాగంగా రాపల్లి గ్రామ సందర్శనకు వచ్చిన ఆమెకు పంచాయతీ కార్యాలయం వద్ద ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు, ఈ ఫిర్యాదులు పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుందని వాపోయారు,పంచాయతీ కార్యాలయానికి సమయానికి రాకపోవడం,ఒక్కోసారి ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బయటికి వెళ్తుందో ఎవరికి తెలియనీ పరిస్థితి ఉందని తెలిపారు,గ్రామ ప్రజలు ఏదైనా సమస్య పై ఫోన్ చేసిన కనీసం ఫోన్ ఎత్తి సమాధానం ఇవ్వకుండా తిరిగి ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు,ఇందిరమ్మ గ్రామ లబ్ధిదారుల నుంచి అనుమతులు కాని,బిల్లులుకాని త్వరగా చేయాలంటే లంచం ఇవ్వాలని బెదిరిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారికి గ్రామస్తులు తెలిపారు,గ్రామపంచాయతీ ట్రాక్టర్ను పంచాయితీ పనులకు కాకుండా వేరు వ్యక్తుల సొంత పనులకు ఉపయోగిస్తున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు, గ్రామలో డ్రైనేజిలో చెత్త సేకరించడం లేదని తెలిపారు, గ్రామంలో మరణ ధ్రువీకరణ పత్రాలు,వివాహ పత్రాల కోసం వెళ్తే కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ వారిని డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు వారు తమ ఫిర్యాదులో తెలిపారు, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రాపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పై చట్టరీత్యా చర్యలు తీసుకోని తమ గ్రామానికి న్యాయం చేయాలని సుమారు 40 మందితో సంతకాలు సేకరణ చేసి ఫిర్యాదు పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారికి అందజేశారు

## శాంతియుత వాతావరణంలో మొక్కులు చెల్లించుకోవాలి

### బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని బొక్కలగుట్ట వద్ద నిర్వహించు గాంధారి మైసమ్మ జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరిస్తూ, భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో అమ్మవారిని దర్శనం చేసుకొని, మొక్కులు చెల్లించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో విధులకు హాజరయ్యే పోలీస్ సిబ్బందికి ఆయన పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధారి మైసమ్మ దేవాలయంలో బోనాల జాతర పెద్ద ఎత్తున జరుగుతుందని, ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, మొక్కలు చెల్లించుకుంటారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు క్యూ లైన్ లో వెళ్లి, అమ్మవారిని దర్శనం చేసుకోవాలని, విధులను ఉండే పోలీసులకు సహకరించాలని కోరారు. జాతరకు వాహనాల వచ్చే భక్తులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, రాంగ్ రూట్లో రాకూడదని, వాహనాలు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలు నిలపాలన్నారు. వాహన పూజలో వాహనాలను సరైన పద్ధతుల్లో పెట్టి, పూజలు నిర్వహించుకోవాలని, అనంతరం పార్కింగ్ ఏరియాలో పెట్టుకోవాలని సూచించారు. మందమరి సీఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను ఎలాంటి పొరపాటులు చేయకుండా విధులు నిర్వహించాలని సూచించారు. భక్తులు స్వేచ్ఛ వాతావరణం అమ్మవారిని దర్శించుకోవాలని, మద్యం సేవించి, వాహనం నడపవద్దని సూచించారు. జాతర ముగిసిన అనంతరం భక్తులు అందరూ సురక్షితంగా ఇండ్లకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఆకుల అశోక్, హనూక్, బెల్లంపల్లి సబ్ డివిజన్ లోని ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్షయ వ్యాధిగ్రస్తులకు ఎలమద్ది ఆస్పటల్ వారి సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతకాని మండలం నందు ఉన్నా 18 మంది ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులకు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. వైద్యాధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు ఇది అంటువ్యాధి కావున జాగ్రత్తగా ముక్కుకు రుమాలు గాని కర్చీఫ్ గాని చుట్టుకొని ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయటం గాని చేయరాదు అదేవిధంగా ఇచ్చిన మందుల్ని క్రమం తప్పకుండా వాడుకోమని సూచించినారు. ముఖ్యంగా ఈ వ్యాధిని ఇతరులకు ప్రక్కవాలకి అంటుకోకుండా జాగ్రత్తగా ఉండవలెనని సూచించినారు. అదేవిధంగా ఇచ్చిన న్యూట్రిషన్ కిట్టను మంచిగా వినియోగించు కొని ఆరోగ్య కరంగా ఉండవలెనని సూచించినారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వీరేందర్ సూపర్వైజర్ కృష్ణారావు , టీబీ సూపర్వైజర్ ఇమామ్ మరియు ఎల్టి సైదులు, ఫార్మసిస్ట్ ఆయుష్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ సుమలత, ఆశ ఉమా మొదలైన వారు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త-బోనకల్



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రావినూతల సొసైటీ చైర్మన్ అన్నారు. సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వర్షాలు కురుస్తున్నందున, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. దోమల నివారణ అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అలాగే ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారాన్ని తీసుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.

## గుండెపోటుతో సామిల్ యజమాని బండి లక్ష్మణ మృతి

### మృతదేహానికి పలువురు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలో సామిల్ యాజమాని రావినూతల గ్రామానికి చెందిన బండి లక్ష్మణ (55) శనివారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. మృతుడికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు. గత 30 సంవత్సరాలుగా మండల కేంద్రంలో సామిల్ నడుపుతూ కార్పెంటర్ లకు రైతులకు, కోతమిల్లు యజమానులకు, సుపరిచితుడుగా ఉంటూ మంచి వ్యక్తిగా పేరు తెచ్చు కున్నాడు. మృతదేహాన్ని పలువురు రాజకీయ నాయకులు, మండల ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో,టీడీపీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, రావినూతల మాజీ సర్పంచ్ ఎస్ కే వజీర్ , శ్రీనివాస సామిల్ యజమాని నిమ్మల రాజశేఖర్,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు రావుట్ల వెంకటాచారి, పంతంగి శ్రీనివాసరావు,నంచర్ల బ్రహ్మం, రావుట్ల లక్ష్మి నారాయణ తదితరులున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (20-07-2025)_times of varha main (13-2).qxd 7/20/2025 5:44 AM Page 9



# భువనగిరిలో సమాధుల నేలమట్టం ఘోషిస్తున్న ఆత్మలు







(మొదటి పేజీ తరువాయి)..

మున్సిపల్ అధికారుల సహకారులతో పోలీసులే పూడ్చి పెట్టేవారు లేక, కాస్ట్ అని పెట్టి కాల్ చేసేవారు. పట్టణం దినదిన అభివృద్ధి చెందటంతో స్వర్గీయ ఎలిమినేటి మాదవరెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి గా ఉన్న హాయంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా ఆసుపత్రిగా మారింది. అప్పట్లో హైదరాబాద్ హనుమకొండ రహదారి ఎడమ వైపు కలిగి ఉన్న సమాధుల భూములకు రెక్కలు రావడంతో ఈ భూములు తమవే, తామే పట్టిదారులమంటూ కొందరు స్థానికుల సహకారంతో సమాధుల స్థలాలలో ప్లాట్లుగా మార్చి క్రయ విక్రయాలు నిర్వహిస్తున్న సందర్భంలో స్వర్గీయ సున్నం జగన్నాథం, మరి కొందరు స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు బొందల గడ్డల భూమిలో క్రయవిక్రయాలు జరపరాదంటూ కరపత్రాలను పంచి ఉద్యమాలు నిర్వహించారు.అయినప్పటికీ వారు స్థానిక సహకారంతో రోడ్డు వెంబడి ప్లాట్లు చేసి క్రయవిక్రయాలను నిర్వహించారు. తదనంతరం ఏరియా హాస్పిటల్ లో మృతి చెందిన అనామిక దేహాలను పాతి పెట్టడం లేక కాల్చివేయటంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ముఖ్యంగా ఈ సర్వే నెంబర్లు గంగపుత్రుల సమాధులు 70% అండగా ముది రాజుల సమాధులు 30 శాతం మేర ఉంటాయి. ఆజమాలలో సున్నం జగనన్న సున్నం బట్టి నడిపేవాడు, సున్నం ముత్తమ్మ, సున్నం జగన్నాథం సమాధులతోపాటు వాసం సత్యనారాయణ సమాధులు కూడా ఈ ప్రదేశంలోనే ఉన్నాయి. కొన్నిసార్లు మీద రోడ్డు నాయిని బ్రాహ్మణుల సమాధులు కష్టాలగడ్డ ఈ ప్రాంతంలోనే కలిగి ఉన్నది. అప్పట్లో గంగపుత్రుల సమాధులు (గోరీల)కోసం ఎకరం 6 గుంటలు కేటాయించడం జరిగింది. ఈ నేపథ్యంలో కొందరు సమాధులు కలిగి ఉన్న భూములపై కన్నేసి ఎకరం కోటి 35 లక్షలకు బేరం కుదిరినట్లు విశ్వసించిన సమాచారం. అందుకోసం సుమారు 80 నుండి 90 సమాధులను తొలగించిన వారు గొడవ చేయకుండా ప్రతి సమాధికి సమాధి తాలూకు వ్యక్తులకు కొన్ని రూపాయలను నిర్ణయించి వారికి చెల్లించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వ్యవహారం కొందరు పెద్ద మనుషులు పరస్పర సహకారంతో, కొన్ని ప్రధాన రాజకీయ పార్టీల నేతల కనుసన్నలలో సమాధుల కూల్చివేత కార్యక్రమం జరిగినట్లు చర్చించుకుంటున్నారు. ఏ కులానికి చెందిన వారైనా పెరుగుతున్న జనాభా కనుగుణంగా సమాధులు కష్టాల గడ్డల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు భూములను కొని వైకుంఠధామాలను ఏర్పాటు చేస్తున్న తరుణాన తరతరాలుగా బొందలగడ్డగా పేరుగాంచిన భూమిలో గంగపుత్రలు, ముదిరాజులు, ఇతరేతర కులాల వారి సమాధుల కోసం ఉన్న భూమిని అన్యక్రాంతం చేస్తే భవిష్యత్తులో మరణించిన వారిని ఇక్కడ సమాధి పెడతారని, ఇక్కడ దహన సంస్కారాలు చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కొందరు ముదిరాజుల సమాధులను కూల్చి వేసే ప్రయత్నం చేయగా భువనగిరి టౌన్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి చార్జీ దాసరి చేసినట్లు సమాచారం. మరొకసారి ఇరువర్గాలు చేసుకున్న ఫిర్యాదుల మేరకు మరో వర్గం వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. రెండు కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నప్పటికీ కొందరు నేతల సహకారంతో సమాధుల తొలగించి భూములను అమ్ముకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వాధికారులు అడ్డుకొని భవిష్యత్తు తరాల కోసం వైకుంఠధామంగా ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న ముదిరాజులు గంగపుత్రుల, ఇతరేతర కులాల బొందల గడ్డ స్థలాలను కాపాడాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## వచ్చే ఏడాది కాజీపేట

# ఆర్ఎంయూ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)..



మాజీ ప్రధాని నర్సింహారావు హయాంలో కూడా ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నాలు జరిగాయన్నారు. మోడీ ప్రధాని అయ్యాక కాజీపేటలో రైల్వే ఇంజిన్లు, కోచ్‌లు, వ్యాగన్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని నిర్ణయించి నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. తెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ఇందులో వరంగల్ రైల్వే స్టేషన్ కూడా ఉందన్నారు. వరంగల్ రింగ్ రోడ్డు నిర్మాణం సగం పూర్తయిందన్నారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి భూ సేకరణ సత్వరమే పూర్తి చేస్తే వెంటనే పనులు చేపడుతామని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అప్పటి సీఎం కేసీఆర్‌కు అనేకమార్లు లేఖలు రాశానన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా విన్నవించినట్టు చెప్పారు. కాజీపేట ఆర్ఎంయూ యూనిట్‌కు భూములు ఇచ్చిన స్థానికులకు సంబంధించి ఉద్యోగావకాశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ బాధ్యత తీసుకోవాలని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. స్థానికులకు ఉద్యోగాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేస్తే.. కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, ఎం.ధర్మారావు, జి.విజయరామారావు, రావు పద్మ తదితరులున్నారు.

# మద్యం కుంభకోణంలో మిథున్‌రెడ్డి అరెస్టు




ఏపీ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టయ్యారు. ఈ కేసులో ఏ4గా ఉన్న ఆయనను శనివారం సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. విజయవాడలోని సిట్ కార్యాలయంలో సు మారు 7 గంటలపాటు విచారించిన అనంత రం ఎంపీని అరెస్ట్ చేశారు. ఆయనను అరెస్ట్ చే సినట్లు బంధువులకు సిట్ అధికారులు సమాచారమిచ్చారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చిన విషయం తెలిసిందే. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.

# కొడకా.. బీ కేర్‌ఫుల్!..

## ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు రచ్చకెక్కాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కీలక నేతల మధ్య విభేదాలు తారస్థాయికి చేరినట్టు కనిపిస్తున్నాయి. రాష్ట్ర అధ్యక్ష పీఠం విషయంలో రాజుకున్న వివాదం మరింత ముదిరింది. తాజాగా శామీర్‌పేటలో హుజూరాబాద్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం వేదికగా ఎంపీ ఈటల శనివారం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తన ప్రత్యర్థిని ఉద్దేశించి 'బీ కేర్‌ఫుల్ కొడకా' అంటూ హెచ్చరించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈటల వ్యాఖ్యలు మరో ఎంపీని ఉద్దేశించే అని పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. 'ఎవడో సైకో, శాడిస్ట్, వాడు మనిషో, పశువో.. నాపై దుష్ప్రచారం చేస్తున్నాడు' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేం శత్రువులతో కొట్లాడతాం. కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకునే సంస్కృతి మా రక్తంలో లేదు కొడకల్లారా.. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో తనపై ఏమేమీ పోస్టులు పెట్టి రెచ్చగొడుతున్నారో మొత్తం వివరాలను అధిష్ఠానానికి పంపుతా అని హెచ్చరించారు. పార్టీలో ఇలాంటి వాటిని అరికట్టకపోతే నష్టపోయేది ఎవరో అర్థం చేసుకోవాలని కోరారు. తన మీద కుట్రలు చేసే వారి శక్తి, యుక్తి, చరిత్ర ఏంటని ఈటల ప్రశ్నించారు. 'మా చరిత్ర మీకు తక్కువ తెలుసు కొడకా.. అంటూ తనపై దుష్ప్రచారం చేసే వారికి వార్నింగ్ ఇచ్చారు. ధీరుడు వెనుదిరగడని, ఎంత వరకు ఓపిక పట్టాలో తెలుసని పేర్కొన్నారు. నాయకుడంటే పడి చచ్చే క్యాడర్ ఉంటుందని, క్యాడర్ అంటే పడి చచ్చే నాయకుడూ ఉంటాడని.. డ్రామా కంపెనీలా మీద మీద పనిచేసే వారికి విలువలు ఎలా తెలుస్తాయి.. ? అని ప్రశ్నించారు. తన జోలికి రావొద్దని.. తనకు అడ్డురావొద్దని హెచ్చరించారు.

### వివాదం నేపథ్యమిదేనా?

ఇటీవల హుజురాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలో ఎక్కడా లేని పంచాయితీ హుజూరాబాద్‌లోనే ఎందుకు వచ్చింది? పార్లమెంట్ ఎన్నికల సమయంలో తనకు, పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారికి టికెట్లు ఇవ్వాలా..? అంటూ బండి ప్రశ్నించారు. దీంతో హుజురాబాద్ నియోజకవర్గంలో తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఈటల వర్గం నేతలు శనివారం శామీర్‌పేట ఫామ్‌హౌజ్‌కు వచ్చారు. బండి పేరు ప్రస్తావించకుండా ఈటల చేసిన వ్యాఖ్యలు పార్టీలో హాట్ టాపిక్‌గా మారాయి. మరోవైపు పార్టీ లైన్ దాటి మాట్లాడొద్దని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు జారీ చేసిన మరుసటి రోజే ఈటల తీవ్ర వ్యాఖ్యలు చేయడం దుమారం రేపింది.

## ఎస్ఎల్‌బిసి పనులు

# త్వరలో ప్రారంభం..

(మొదటి పేజీ తరువాయి)..



ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ చ ర్యలు చేపట్టనున్నట్లు మంత్రి ఉ త్తమ్ వెల్లడించారు. సుమారు పది కిలో మీటర్ల దూరం సొ రంగమార్గం పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రానికి జీవనాడిగా మారనున్న ఎస్ఎల్‌బిసి పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ (ఎన్.జి.ఆర్.ఐ)తో పాటు భా రత భూగర్భ సర్వే సంస్థ(జీ.ఎస్.ఐ)ల సహకారంతో పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపా రు. సొరంగం పనులలో అనుభవం ఉన్న మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హర్పల్ సింగ్‌ను నీటిపారుదల శాఖకు గౌరవ సలహాదారుగా ని యమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వానకా లం పంటలకు సమృద్ధిగా నీటిని అందించేందు కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక అటు వానాకాలం ఇటు యాసంగి పంటలకు ప్రణాళికా బద్ధంగా సాగునీటిని అందించి అద్భుతమైన ఫలితాలు సాదించామని, వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖాధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే రాష్ట్రంలో 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు.ప్రస్తుత వానాకాలం పంటలకు నీటి విడుదలపై రూట్ మ్యాప్ రూపొందించుకుని తక్షణమే అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సాగునీటి విడుదల విషయంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా, చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తే ఎదురయ్యే పరిణామాలపై ముందస్తు బందోబస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రధాన అనకట్టలతో పాటు జలాశయాలు, కాలువలను అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా అధికారులు సన్నద్ధం కావాలన్నారు. వర్షా కాలంలో సంభవించే భారీ వర్షాలకు గండ్లు పడకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు సంభవిస్తే తక్షణమే నష్టానివారణ చర్యలకు అధికారులు అప్రమత్తంగా ఉండి పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

### భూముల పరిరక్షణ చర్యలు

రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంతం అవుతున్న నీటిపారుదల శాఖ భూముల పరిరక్షణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తో పాటు ఇంజినీరింగ్ రీసెర్చ్ లాబొరేటరీ వంటి సంస్థలకు చెందిన భూముల ఆక్రమణకు గురయ్యాయని వాటిని తక్షణమే తొలగించాలన్నారు. స్పెషల్ డ్రైవ్ తో నీటిపారుదల శాఖ భూములన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. శాఖపరమైన అంశాలతో పాటు పెండింగ్ లో ఫించన్ల ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటిపారుదల శాఖ సలహాదారు అదిత్యా దాస్ నాథ్, ఈఎన్సీలు, చీఫ్ ఇంజనీర్లు తదితరులు హాజరయ్యారు.

# వదలని వరణుడు

### హైదరాబాద్‌లో రెండో రోజూ దంచికొట్టిన వాన పలు ప్రాంతాలు జలమయం.. భారీగా ట్రాఫిక్‌జామ్‌లు

### బంగాళాఖాతంలో ద్రోణి మరో మూడురోజులు వర్షాలు

### పలు జిల్లాలకు రెడ్ అలర్ట్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వరణుడు మరోమారు కన్నెర్ర చేశాడు. శుక్రవారం కురిసిన భా రీ వర్షానికి నగరం చేరుకోకముందే రెండోరో జూ దంచికొట్టింది. శనివారం సాయంత్రం కురిసిన భారీవర్షానికి నగరం వణికింది. నగరంలో ని పలుప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తి జలమయమయ్యాయి. రహదారులపై భారీగా వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీ వ్ర అంతరాయం ఏర్పడింది. తద్వారా నగరవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సికింద్రాబాద్, గంపేట్, తార్నాక,ఉప్పల్,జవహార్‌నగర్ ,కుత్బుల్లాపూర్, మియాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌలి, మాదాపూర్,శేరిలింగంపల్లి, కోఠి, బషీర్‌బాగ్,ముషీరాబాద్, తదితర ప్రాంతా ల్లో భారీ వర్షం కురియడంతో రహదారులు వరదకాలువల్లా మారాయి. గచ్చిబౌలి,మాదాపూర్, హైటెక్‌సిటీ,సికింద్రాబాద్,కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్‌జాం కావడంతో వా హనదారుల అవస్థలు వర్ణనాతీతం. ప్యాట్నీసెంటర్ వద్ద నాలాపైనుంచి వరదనీరు పొంగిపొర్లడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనవలసివచ్చింది. జవహార్‌నగర్‌లో అనేక లోతట్టుప్రాంతా లు జలమయమయ్యాయి. అబ్దుల్లాపూర్‌మెట్ ప రిధిలోని బాటసింగారంలో కురిసిన భారీ వర్షానికి సర్వీసురోడ్డుపై వరదనీరు భారీగా చేరడంతో తీవ్ర ఇబ్బందులను ఎదర్కొనవలసివచ్చింది. శుక్రవారం కురిసిన భారీ వర్షానికే నగరం అతలాకులం కాగా, శనివారం కురిసిన భారీ వర్షానికి చిగురుటాకుల వణికింది. పలు ప్రాంతాల్లో హైడ్రా,జిహెచ్‌ఎంసి అధికారులు రంగంలోకి వరదనీటిని తొలగించడంతో కొంత సమస్య పరిష్కారం అయ్యింది.

### అప్రమత్తంగా ఉండండిః జిహెచ్‌ఎంసి కమిషనర్

భారీ వర్షాల నేపథ్యంలో నగరవాసులు ఇబ్బందులు పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జోనల్ కమిషనర్‌లు,హెచ్‌ఓడిలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. హైడ్రా,ట్రాఫిక్,పోలీసు,విద్యుత్‌శాఖ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి వాటర్ లాగింగ్ పాయింట్లు, వరద ముంపు లేకుండా చూడాలని ఆదేశించారు.

### మరో మూడు రోజుల పాటు వర్షాలు

బంగాళాఖాతంలో ద్రోణి ప్రబావంతో రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు విస్తారంగా కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఆదివారం రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని, ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా సోమవారం మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని రెడ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో పాటు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు ఇచ్చింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాగా, శనివారం అత్యధికంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట ప్రాంతాల్లో 104.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999